కవర్ స్టోరీ

# సౌర కుటుంబంలో 9వ వింత!



ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి... చీకటి వేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకు మిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతి ఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ... ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలా మందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండవచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా... దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి.

... కె.ఎల్. సూర్య